బొమ్మ బొరుసు

కమలాకాంత్

మనిషి మనసు నవనీతం కన్న మృదులం. నవపేశల సదృశం. అది ప్రేమకు వానిస ద్వేషానికి శత్రువు. బొమ్మ బొరుసుల్లా మృదులత, కర్కశత దాని స్వభావాలు. ప్రేమ మృదులతను రంగరించితే, ద్వేషం మనిషిలోని క్రౌర్యాన్ని పురికొల్పుతుంది. సంఘం మనిషితో ఆడే బొమ్మా బొరుసు ఆటలో మనిషి బొరుసులా బిరుసుగా రూపాంతరం చెందుతున్నాడు. సంఘానికి ఆట చేతగాక మనిషిలోని మంచిని ప్రేరేపించి వెలికితీసి వాడుకోవడంలోనే వుంది సంఘం తెలివి. మనిషిని ద్వేషించి సాధిస్తానంటే మనిషిలోని మంచిని హత్య చేసినందుకు తదుపరి సంఘం సంతరించుకున్న పరిణామాలకు, సంఘమే బాధ్యత వహించాల్సి వస్తుంది.

ఈ ఉపోద్ఘాతానికీ, పిచ్చిగాడి జీవితానికీ నూటికి నూరుపాళ్ళు సామ్యం కనిపిస్తుంది—

పిచ్చిగాడు మంచివాడు. వాడిపేరునుబట్టి వట్టి పిచ్చివాడేనని అపోహపడే అస్కారం కాని పిచ్చిగాడు పిచ్చివాడు కాదు. తెడ్డ వాడు అంతకన్నా కాదు. వా డెంత మంచివాడో చెప్పేకంటే, వాడిమనసు బొమ్మ ఒక్కటే వుందని, బొరుసు లేదని చెప్పొచ్చు.

బొమ్మలాంటి మనసుతోబాటు రెమ్మలాంటి భార్య వుంది పిచ్చిగాడికి. వాడితో సంబంధమున్న సంఘం పెద్దదేం కాదు. అసలు పిచ్చిగాడు ఊళ్ళో ఎవరితోనూ అనవసరంగా జోక్యం కలిగించుకోడు, తనపనేదో తను చూసుకుంటా డు. యిహ పిచ్చిగాడితో లావాదేవీలున్న సంఘం నలుగురు మనుష్యులకూడిక. నలుగురిలో పుండరీకాక్షయ్య మొదటి స్థానం ఆక్రమిస్తాడు.

పుండరీకాక్షయ్య- ఆయన ఆ వూరి కరణం వంద ఎకరాల మాగాణి పాతిక ఎకరాల కొండ్ర- యింకా వూరి బయట వున్న కాలవ ఒడ్డున తోటితోపు, మనుమలు, మునిమనుమలు వారి సంతతికూడ వసతిగా వుండదగిన విశాలమైన పెంకుటిల్లు. సమృద్ధిగా పాడి గొడ్డూ గోదా. ఆ వూరి [illegible] బాగా వున్న కొంత మంది భూస్వాముల్లో ఒకడు. బాగా వున్న మిగతా వారికి, కరణం పుండరీకాక్షయ్యకు ఒకే ఒక్క తేడా వుంది పుండరీకాంక్షయ్యతో ఆస్తిలో పోటీవున్న మిగతా ఆసాములకు ఆయనకున్న గౌరవం లేదు. ఆయనకున్న స్ఫటికంలాంటి మనసూ లేదు. వూరు వూరూ పుండరీకాంక్షయ్య అంటే ప్రాణం యిస్తుంది. పుండరీకాక్షయ్యమీద యీగ వాలనివ్వరు ఆ గ్రామస్తులు. గ్రామస్తులకు ఆయన సాక్షాత్తూ దివినుండి భువికేగివచ్చిన పరమాత్మ స్వరూపం. చేయి చాచి అర్థించిన వాడికి లోకేల్లం దాక్కొమ్ము లేకుండా సహాయం చేయడమే ఆయనమీద వూరివారికిగల గౌరవానికి కారణం.

ఆయనకు యింత భూమి పుట్రా- గొడ్డు గోదా వుండగా ఆయన పావిడిలోని ఒక ఎద్దు ఖరీదుకూడ చేయని యీ కరణీకం ఎందుకు వదలడు అని సందేహం రావచ్చు. కరణీకం పుండరీకాక్షయ్యకు ఏడు తరాలుగా సంక్రమిస్తూ వస్తున్న వృత్తి. అలాగని పుండరీకాంక్షయ్య పూర్వాధికారులు ఆ ఒక్క కరణీకంమీదనే ఆధారపడి జీవించారనీ కాదు.

కరణీకం వారికి ఎలా సంక్రమిస్తూ వస్తున్నదో, వారి ఆస్తికూడా తరతరానికీ వృద్ధిచెందుతూ యింతకు రెండింతలై వీరికి చెందుతూ వస్తూనే వున్నది. యింతకీ పిచ్చిగాడికీ, పుండరీకాంక్షయ్యకూగల అనుబంధం, సంబంధం యీనాటివి కావు. పిచ్చిగాడు పుండరీకాంక్షయ్యా పాలేరు

పుండరీకాక్షయ్యకు కరణీకం ఎలా వంశానుగతంగా సంక్రమిస్తూ వచ్చిందో పిచ్చిగాడికి ఆ వూడిగంకూడ రెండు మూడు తరాలుగా క్రమం తప్పకుండా వస్తున్న జీవనాధారం. పిచ్చిగాడి తండ్రి కరణంగారి తండ్రి హయాంలోనూ, పుండరీకాక్షయ్య హయాంలో కొంతవరకూ పాలేరు. అలాగే పిచ్చిగాడి తాతకూడ పుండరీకాక్షయ్య తాతగారి హయాం లగాయితూ ఆయన తండ్రిగారి హయాంలో కొంతకాలం కరణాలకి వూడిగం చేసాడు. కారణం కరణాల మర్యాద, మన్ననలు, ప్రేమ, దయాధర్మాలు అలాంటివి. అందుకనే వేరే ఏవిూ వ్యాపకం పెట్టుకోకుండా మూడుతరాలుగా కరణాలపై ఆధారపడి బ్రతుకుతూ వచ్చింది పిచ్చిగాడి కుటుంబం.

కరణంగారి తండ్రి తమను నమ్ముకున్నందుకు మూడు తరాలుగా తమనే భక్తితో కొలుస్తున్నందుకు మూడెకరాల మాగాణి రాసికూడా యిచ్చాడు. అదే కారణం పిచ్చిగాడిని కరణాలనుండి విడిపోనివ్వలేదు. పిచ్చిగాడికి ముగ్గురు తమ్ముళ్లు. పిచ్చిగాడికీ, తమ్ముళ్ళకీ కూడా వివాహాలు కరణంగారి మద్దతువల్లనే జరిగినవి. పిచ్చిగాడు కష్టజీవి. తమ కుటుంబము మూడు తరాలుగా నమ్ముకున్న దేముళ్ళలాంటి కరణాలిని సేవించడంలో ఒళ్ళుదాచుకోడు వాడు. ముగ్గురు తమ్ముళ్ళ సహాయంతో మూడుగాళ్ళలో నాలుగు అరకలు చకచకా తిప్పి సునాయాసంగా పని పూర్తి చేస్తాడు. యిలా పిచ్చిగాడి పూర్వీకుల్ని ప్రేమతో [illegible]రికి తీసింది పుండరీకాక్షయ్య పూర్వీకులయి[illegible], పిచ్చిగాడిని పుత్రవాత్సల్యంతో దగ్గరకు తీసింది పుండరీకాక్షయ్య. వారిద్దరి మధ్యగల అవినాభావ సంబంధం, మమతల [illegible]బంధం యిది—

◆ ◆ ◆ ◆

పిచ్చిగాడికి కరణాలంటే ఎంత మమకారముందో అంతకంటే ఎక్కువ మమకారం కల్లుమీద కూడా వున్నది.

త్రాగుడు వ్యసనం యీ కాలంలో గొప్ప గొప్ప సంసార్లకే పెద్దపెద్ద కుటుంబీకులకే అబ్బిగా పిచ్చిగాడికి అలవడడంలో అబ్బురం లేదు

ఉప్పు కాలువ ఒడ్డున తాటితోపుల్లో లొట్టి కట్టడం, ప్రతిదినమూ క్రమం తప్పకుండా కల్లు తాగడమూ పిచ్చిగాడికి ఒక వయస్సు వచ్చినప్పటినుండి అబ్బిన వ్యసనం. ఆ అలవాటే పిచ్చిగాడికి మరో ముగ్గురితో సంబంధమూ, లావాదేవీలు ఏర్పరచింది.

మద్యపాన నిషేధ చట్టం తూ. చ. తప్పకుండా అమలు జరుపబడ్డ ఆంధ్రదేశపు ఆ మారుమూల కుగ్రామంలోని మునసబు వీరాస్వామి నాయుడుకీ ప్రొహిబిషన్ యిన్‌స్పెక్టర్ సంతోషానికీ ఏటా సీజన్‌లో కొన్ని వేల రూపాయల ఆదాయం. లైసెన్సు లేకుండా దొంగచాటుగా 'తాడి'కి లొట్టికట్టినందుకు, తాగే ప్రతివాడూ సీజనుకు సరిపడే మామూలు ఒకేసారి సమర్పించుకోవడం, అది మునసబు దగ్గర్నుండి యిన్స్పెక్టరు పై అధికారులదాకా, వాటాలుగా పంచుకోవడం ప్రతి సీజనులోనూ జరిగే ఆనవాయితీ వ్యవహారం. ప్రతియేటా పిచ్చిగాడుకూడా కట్నం చదివించుకుంటూనే వున్నాడు. యిలా వ్యసనం మునసబునీ, సంతోషాన్నీ కాకుండా మునసబు పాలేరు కూడా పిచ్చిగాడికి దగ్గరగా జేర్చింది. వాడే చంద్రిగాడు—మునసబు బంటు. మునసబుకి పిచ్చిగాడికీ మధ్య లావాదేవీలు మాట్లాడడం అతగాడే.

మునసబు వీరాస్వామినాయుడిది భారీ ఎత్తు విగ్రహం. ఖంగుమనే కంఠం. పిచ్చిగాడికి కల్లు పిచ్చి ఎలా పట్టిందో, మునసబుకి పిల్ల పిచ్చి అలానే అబ్బింది. మునసబుకు ప్రతిరోజూ ఒక పల్లెపడుచు కావాలి. ఆయన అంతరసికుడూ అతని కామవాంఛ అంత బలీయమైనదీనూ.

గ్రామంలో కరణానికీ తనకుగల గౌరవంలో తారతమ్యానికి, మునసబుకు కరణం అంటే మంటే. తను వూరికి మునసబు. పుండరీకాక్షయ్య కరణీకానికి వున్న గౌరవం తనకు లేకపోయింది.

మునసబు పిచ్చిగాడిని తనవైపు తిప్పుకోవాలని ఎన్నో విధాల ప్రయత్నం చేసాడు. పిచ్చిగాడిని కరణాలను వదిలేసి తన దగ్గరకు రమ్మన్నాడు. పిచ్చిగాడు ససేమిరా రానన్నాడు. తరతరాలు ప్రేమతో ఆదుకుంటున్న కరణాలను వదలడం తనకు కుదరదని స్పష్టంగా చెప్పాడు పిచ్చిగాడు. అందుకని పిచ్చిగాడన్నా మునసబుకి మంట.

ప్రతి సీజనులోనూ అడక్కుండానే తన ముడుపు చెల్లించుకునే పిచ్చిగాడికీ. మునసబుకీ వ్యవహారం బెడిసింది. కరణాలను వదలలేనని ఖచ్చితంగా చెప్పడం ఒక కారణమయితే, పిచ్చిగాడి భార్య ఆమె అందం రెండో కారణం. పిచ్చిగాడి భార్య అందమైనది గాకపోతే మునసబు దృష్టి పిచ్చిగాడివైపుకు మళ్ళక పోను అంతా సాఫీగా జరిగిపోను.

కాని— ఆ నాటి సాయంత్రం

◆ ◆ ◆

ఆనాటి సాయంత్రం పడమటి కొండల్లో నవళించబోయే సూర్యుడి మొహం తుమ్మల్లో ప్రొద్దుగూకినట్లుంది. వుప్పుకాలువ ఒడ్డునే అప్పుడే చెట్లకు లొట్టికట్టి కల్లు కత్తి, బింధాలు పట్టుకుని తాపీగా వస్తున్న చంద్రిగాడు ఎదురయ్యాడు.

పిచ్చిగాణ్ణి చూసి చంద్రిగాడు నవ్వాడు.

'ఏందిరోయ్ చంద్రిగా... ముసి ముసి నవ్వులు నవ్వుతుండావ్ ఏందికత?'

'నీ కోసమే వస్తుండా... దొరగారు నీదగ్గరకే పంపారు.'

'యింకేటి... నా ముడుపు ముందే యిస్తిని గదటోయ్!'

'రేపు' సంతోషం' వస్తున్నాడంట. మొదట ఇచ్చింది చాలదంట మళ్ళాపాతికా, పరకా ఏరుకుపోవడానికి వస్తున్నాడంట'

'యిచ్చేదేదో మొదటే ముట్టచెప్పుకొన్నాగా...యింకేమీ నా దగ్గర లేవు

'అలాగయితె కుదరదంట యిచ్చితీరాలంట'

'నన్ను సంపినా నా దగ్గర సిల్లిగవ్వలేదు'

యివ్వకపోతే యీ తోపుల్లోకి రావద్దన్నారు.'

'నేను కట్టేదికట్టేదే — యింకా యిచ్చేది మాత్రం లేదు. ఏమన్నా చేసుకోమను'

'ఆమాటే సెపుతా' అంటూ చంద్రిగాడు వెళ్ళిపోయాడు

◆ ◆ ◆ ◆

పుండరీకాక్షయ్య పొలంనూర్పిళ్ళలో పిచ్చిగాడికి క్షణం తీరిక లేకుండా వున్నది. కరణంగారి పొలంతోబాటు పిచ్చిగాడు తన వంతు మూడెకరాల వరికూడా కుప్పలు వేసాడు. కోతలతో, నూర్పిళ్ళతో క్షణంకూడా వెసులుబాటు దొరక్కుండా వున్నది పిచ్చిగాడికి.

ఆవేళకూడ పిచ్చిగాడు తీరికలేక పొలంలోనే వుండాల్సి వచ్చింది. ఆరాత్రి పిచ్చిగాడి భార్యే అన్నం కట్టుకుపోయింది పొలానికి. పిచ్చిగాడు,తమ్ముళ్లు ఆ రాత్రికి పొలంలోనే వుండాలి.

అన్నంమూట యిచ్చి తిరిగివస్తున్న పిచ్చిగాడి పెళ్లాన్ని మసక చీకటిలో చంద్రిగాడు చూసి, వీధి మొగదల మర్రిచెట్టు నీడలోకి తప్పుకున్నాడు. చంద్రిగాడు గబగబా మునసబు యింటివేపు దారితీసాడు.

చీకటి చిక్కగా, చిక్కగా అల్లుకుంది. అర్ధరాత్రి కటిక చీకట్లో పిచ్చిగాడి యింటి ముందు ముసిలి చింత మాను వెనుక ఏదో మానవాకారం తారట్లాడింది. యిటూ అటూ చూసి పిచ్చిగాడి యింటివాకిలి తలుపు మెల్లిగా తట్టింది.

పగలల్లా చాకిరీతో అలసిపోయిన పిచ్చిగాడి భార్య అకస్మాత్తుగా మేల్కొన్నది.

'ఎవరూ?...'

'... ... ...'

ఆ ఆకారం జవాబు యివ్వకుండానే తిరిగి తలుపు మెల్లిగా తట్టింది. పిచ్చిగాడి భార్యకు అనుమానం కలిగింది. ఎవ్వరూ అంటే, పిచ్చిగాడైతే 'నేనేతేవే తలుపు తియ్యవే' అనేవాడు పోనీ మరదులయితే పలికేవాళ్ళే. ఆశ్చర్యంతో బాటు భయంకూడా ఆవరించింది ఆమెకు.

దొడ్డివాకిలి తెరిచి ఎదురింటి రాఘవయ్య మామను పిలిస్తే, ఆగంతకుడు పారిపోతాడేమో!...పిచ్చిగాడి పెళ్ళాం కొంచెం ఆలోచించి, వంటింట్లోకి వెళ్ళి కోకిలి తీసుకుని, లాంతరు హెచ్చించి, తలుపు గడియ తీసింది.

లాంతరు వెలుతురు మునసబునాయుణ్ణి పరిచయం చేసింది పిచ్చిగాడి భార్యకు. ఆమె నిర్విణ్ణురాలే అయింది. మునసబు గురించి వూరూవాడా కోడైకూస్తుంటె పిచ్చిగాడి

భార్యకు తెలియకుండా పోదు. మునసబు విషయము అందులో ఆగ్రామంలోని సంసార పక్షంగావున్న ప్రతిఆడదానికీ మునసబంటే హడలే. అయినప్పుడు యింత అర్ధరాత్రి ఎని గట్టుకొని మునసబు రావడంలోని అంతర్యం ఏమిటో పిచ్చిగాడి భార్యకు అవగతం కావడము. మునసబులోనికి పాదం మోపుతుండగా ఆమె చేతిలోని రోకలి మునసబు తల చితక కొట్టడం ఒకేసారి లిప్తలో జరిగినై.

అర్ధరాత్రి పూట నానా రభస జరిగింది ఊరంతా పాకిపోయింది యీ విషయం మునసబు తలకు బలమైన గాయమే తగిలింది. మునసబు విషయం తెలు తెల్లమే కాబట్టి మునసబుకుకూడ బొంకడానికి ఆస్కారం లేక పోయింది.

తెల్లారి పొలంనుండి తిరిగివచ్చిన పిచ్చిగాడు పగబట్టిన త్రాచే అయ్యాడు- అయినా ఆయన మునసబు- తను చిన్నవాడు- పాలేరు- ఏం చేయ కల్గుతాడు.

◆ ◆ ◆

నెలరోజులు అనంతరం సాయంత్రం మసక చీకట్లో వుప్పు కాలవ ఒడ్డున తాళ్ళలో లుట్టి కట్టున్న పిచ్చిగాడికి చంద్రిగాడు రావడం కనిపించింది.

'తాడి ముట్టుకోడానికి వీలులేదని చెప్పమన్నారు దొరగారు అన్నాడు ధీమాగా చంద్రిగాడు.

'వాడు నీకు దొరగాని, నాకు గాదు- ఏమన్నా చేసుకోమను- నేనుమాత్రం మానను'

'ఏరోయ్- తల బిరుసుగా వుంది వ్యవహారం'

'ఏటా తినే దొంగ డబ్బు మునసబు బాబుగాడి ఆస్తిలోనిది కాదని చెప్పు. నేను కట్టేడే. నీ పని వెళ్ళి చెప్పడమే పిచ్చిగా యిక్కడ వాగావంటే ఒళ్ళు హూనం అవుతుంది జాగ్రత్త.

చంద్రిగాడు వున్నవీ లేనివీ కల్పించి చెప్పే వుంటాడు మునసబుతో-

లేకపోతే ఒకరోజు తెల్లవారుఝామున తాటితోపుల్లో లుట్టిదించుతున్న పిచ్చిగాడికి చెట్టుదిగగానే ఎదురుగా చంద్రిగాడు, సంతోషం, మునసబు కనిపించకపోయే వుండురు. చంద్రిగాడు పిచ్చిగాడి చేతిలోని ముంత గుంజుకున్నాడు కసిగా పిచ్చిగాడు ఎదురు తిరిగాడు, లాభంలేకపోగా మునసబు చంద్రిగాడు నవ్వుకుంటూ యింటికి పోతుంటే పిచ్చిగాడికి సంతోషం వెంబడి వెళ్ళాల్సి వచ్చింది.

పిచ్చిగాడిమీద కేసు పెట్టాడు సంతోషం తర్వాత పిచ్చిగాడికి యిన్స్పెక్టర్ మీద తిరుగబడినందుకు, లైసెన్సు లేకుండా తాడిని వాడుకున్నందుకు మద్యనిషేధ చట్టంక్రింద నెలరోజులు జైలు శిక్ష విధించారు.

తర్వాత పుండరీకాక్షయ్య జామీనుమీద పిచ్చిగాడు యింటికి జేరడమ నేది వేరే విషయం.

◆ ◆ ◆

పిచ్చిగాడి భార్య వడ్డించిన దెబ్బ నయం కావడానికీ తర్వాత అవమాన వ్రణం మానడానికీ కొన్ని రోజులు పట్టింది మునసబుకి వూరూ వాడా ఏకమై పిచ్చిగాడి భార్య ధైర్యాన్ని శ్లాఘించారు.

ఆ సంఘటన తర్వాత పిచ్చిగాడితో ఏదో విషయంలో కయ్యానికి కాలు దువ్వుతూనే వున్నాడు మునసబు.

తిరిగి మానూళ్ళు కూడ వచ్చినై.పిచ్చిగాడికి మళ్ళీ చేతినిండా పని పడింది. కరణంగారి ఒక మున్నైఎకరాల పలక ప్రక్కనే మునసబుల కొంత చేను కూడ వుండడంతో నీటి దగ్గర చంద్రి గాడికీ పిచ్చిగాడికీ కొట్లాట జరిగింది.

రోజూ సాయంత్రం పిచ్చిగాడు కాలవ మళ్ళించి గట్టు కట్టి యింటికి వెళ్ళేవాడు. సాయంత్రంనుండి రాత్రంతా కరణాలు నీరు పెట్టుకుంటే, పగలు నీరు వాడుకునే వంతు మునసబులది. ఆ పద్ధతి ప్రకారం జరిగిపోయేవి ఎప్పుడూ.

కాని యీ తడవమాత్రం రాత్రి మళ్ళించి వెళ్ళిన పిచ్చిగాడికి ప్రొద్దున్నే కట్ట తెంపడానికి వెళ్ళినప్పుడు కరణాన చేను అలాగే వుండడం నీరు మునసబుల పొలంలోనికి పోతుండడంతో అదేదో తేల్చుకుందామని ఒక రాత్రి కాపు కాసాడు పిచ్చిగాడు.

బాగా చీకటిపడ్డాక నీళ్ళు మళ్ళించడాని వచ్చిన చంద్రిగాడు దొరకనే దొరికాడు పిచ్చిగాడికి చంద్రిగాడిని గట్టుకొట్టవద్దన్నాడు.

'ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకో నేను మానేది లేదు' అని బింకంగా పలికాడు మునసబు పత్తాసు తీసుకుని. పిచ్చిగాడు అడ్డుపోగా చంద్రిగాడు చేయిచేసుకున్నాడు పిచ్చిగాడి మీద. పిచ్చిగాడు కలయబడ్డాడు మెల్లిగా చెప్పబోయిన తనమీద చేయి చేసుకున్న చంద్రిగాడి పై కోపం ఆగింది కాదు కలయబడి, చంద్రిగాడిని చితక తన్నాడు. బాగా దెబ్బలు తగిలిన చంద్రిగాడు పారిపోయి మునసబుకు మొరపెట్టుకుంటే,ఫలితం పిచ్చిగాణ్ని ముద్దుగా పోలీసులు పిలుచుకుపోయారు. పిచ్చిగాడికి నెలరోజులు జైలు శిక్షపడ్డది. ఈసారి పుండరీకాక్షయ్య ఆదుకొన్నాడు పిచ్చిగాడిని మునసబుపై పిచ్చిగాడిని మునసబుపై పిచ్చిగాడికి మంట మరీ ఎక్కువైంది.

◆ ◆ ◆

పిచ్చిగాడు తాడికి లుట్టి కట్టడం మానలేదు యిదివరకు మునసబుతో బెడిసి కొట్టి నంత కాలం బాహాటంగా చేసేవాడు, యిప్పుడు వూరు మాటు మణిగిన తర్వాత కట్టున్నాడు తెల్లవారుఝామున చీకటి వుండగానే వెళ్ళి లుట్టి తెచ్చుకుంటున్నాడు.

◆ ◆

ఒకరోజు... ఆ రోజు తెల్లవారుఝామున చీకటి పొరలు పొరలుగా వుంది. వుప్పు కాలవ చల్లటి ప్రవాహం మీదుగా వీచిన చల్లటి ప్రాతఃకాలపు గాలి తెరలు తెరలుగా వస్తుంటే తాటితోపులో తాళ్ళ తలలు జీబురు దెయ్యాల్లా వూగుతూ ఆకులు గర గర శబ్దం చేస్తున్నయి.

కల్లు కత్తి బొడ్లో దోపి బంధం తగిలించుకుని లుట్టికోసం చెట్టెక్కాడు పిచ్చిగాడు.

గాలికి చెట్లు వికటాట్టహాసం చేస్తూ దెయ్యాల్లా తలలువూపుతూ వూగిపోతున్న వూగిసలాటలో చెట్టు ఎగబ్రాకడం కష్టంగా వుంది పిచ్చిగాడికి. ఎలాగైతే నేం శ్రమపడి ఎగబ్రాకాడు,

బంధం ఆసరాగా నడుంమీద చేరగిలి లుట్టి వూడ తీసిన పిచ్చి డికి చీకట్లో ఒక మానవాకారం తన చెట్టు క్రిందికే రావడం లీలగా

కనిపించింది. తాడిచెట్టులాగా పిచ్చిగాడూ కూలిపోయాడు. వాడి వక్షస్థలం పగిలింది. కళ్లు పటపట కొరికాడు. మునసబు...తన చేతుల్లో పడ్డాడు. వీడి పని పట్టాలి, పొగరణచాలి, వెధవ... నీతి, నిజాయితీ రెండూ లేవు. డబ్బు తిని ద్రోహం చేసాడు. తనకు పుణ్యాత్ముడు పుండరీకాక్షయ్య విడిపించడం వల్లగాని, లేకపోతే తను జైలు శిక్షకూడ అనుభవించాల్సి వచ్చేది.

మళ్ళీ తనను పట్టించడానికి వచ్చివుంటాడు. ఆ జంతో సంగాడూ, చంద్రిగాడూ వీడు ఎంతె అంటే అంత. వెధవలు అంతా.

ఆ ఆకారం పిచ్చిగాడి తాడి క్రిందకే వచ్చింది.

పిచ్చిగాడు పిచ్చెత్తిపోయాడు. ఉద్రేకం పురకలు తీస్తుగా, వాడిలోని బొమ్మ విభజన చెంది బొమ్మా బొరుసులుగా మారిపోయింది.

బొమ్మ పిచ్చిగాడి కోపం, ద్వేషం ఉద్వేగాల పొగలమాటున మరుగున పడిపోయి బొరుసు పైకి తేలింది.

మునసబుకి తనేం చెడు చేసాడు.

ఆనవాయితీ తప్పకుండా మునసబుకి ముడుపులు చెల్లించుతూంటూనే వున్నాడు. చివరికి తన భార్యను బలాత్కారం చేయడానికి కూడ వెనుదీయలేదు మునసబు. పిచ్చిగాడి హృదయములో కోపం నిప్పుసెగలు కక్కింది.

పిచ్చిగాడి చేతులువణికినై. చేతిలోని కల్లు కత్తి జారింది.

మరుక్షణంలో పెద్ద అరుపు .... తర్వాత శ్మశాన ప్రశాంతత.

పిచ్చిగాడికి సగం మతిపోయింది. కంపిత హస్తాలతో భయగ్రస్తమైన శరీరంతో, కల్లు లొట్టితో దిగాడు క్రిందికి.

అప్పుడే చీకటి సలుచబడి తాటి తోపుల్లోకి వెలుగురేఖ ప్రవేశించింది. అదే వెలుతురు తాటిక్రింద రెండుభాగాలుగా తెగిపడివున్న మనిషి శరీరాన్ని పరిచయం చేసింది పిచ్చిగాడికి.

పిచ్చిగాడు నిలువునా వణికి పోయాడు. కళ్ళు తిరిగినై. కల్లుకత్తితో వాడి గొంతుమీద బలంకొద్దీ వేటువేసి నట్లనిపించింది. తాళాగ్రం అధః పాతాళానికి జారిపోతున్నట్లు భయంకరానుభూతి...

కారణం...తను పగ తీర్చుకున్నది...మునసబు పైనకాదు...ఆ శరీరం మునసబుది కానే కాదు. దేవుడులాంటి పుండరీకాక్షయ్యది...

◆ ◆ ◆ ◆

తాటితోపుల్లో ఉప్పుకాలవ ఒడ్డున పగిలిపోయిన కల్లు లుట్టి, రక్తసిక్తమై మట్టిలో పొర్లుతున్న కల్లుకత్తి, బంధాలతో బాటు, పిచ్చిగాడి శవాన్ని, పుండరీకాక్షయ్య నిర్జీవ శరీరభాగాల్నీ మొట్టమొదట చూసినవాడు ఆ దిన కరుడు!

—

కొన్ని ఉత్తమ గ్రంథాలు

రాగవైశాఖి (శృంగారలేఖలు) బోయి భీమన్న	రు 10=00
ఉదయ కిరణాలు (నవల) పోతుకూచి సాంబశివరావు	4=00
నీలినీడలు (నాటకం) కప్పగంతుల మల్లికార్జునరావు	2=00
తుషార బిందువులు (కథల సంపుటి)	2=00
దొంగ - ఇదీలంతు (నాటికలు) పోతుకూచి సాంబశివరావు	2=00

ప్రతులకు :

పోతుకూచి ఏజన్సీస్

208, న్యూ బోయిగూడ

సికింద్రాబాదు

ఫోన్ : 73477

Kuchi

చదవండి — చందాదారులుగా చేరండి.

ఆంధ్రుల అభిమాన పక్షపత్రిక

చుక్కాని

సాలుచందా 4-50 విడిపత్రిక 20 నయాపైసలు